శ్రవ్య నాటిక:

# నిచ్చెనలు.. పాములు

[రెయిల్వే స్టేషను తోపింపచేసే ధ్వనులు. సంకీర్ణమైన మానవ కంఠాలు. రెయిలు బయలుదేర బోయే ముందు కొట్టే గంట వినబడుతుంది. గార్డు వేసే యీలకూడా వినబడుతుంది తరవాత.]

ఒక కంఠం: ఏయ్, ఏయ్, ఇది పరువుల పెట్టె. ఇందులోకి జొరపడ్డావే, మరెక్కడా చోటులేనట్టు. అదిగో అదిగో. ఉంటుంది. ఉంటేమంటే, (కోపంగా) అక్కడే కూచోకయ్యా, పరుపులో గాజు సామానుంది.

గెంట్లో: (పకటంగా నవ్వుతాడు) — తినాయించండి. పాలేశ్వరుడుగారూ, గుర్రాన్ని కట్టేయ్యండి మరీ. గాజు సామానులు, గాజుసామాను. ఎక్కడుప్పట్లో? నైట్ డ్రెస్సు, సుఖముల్.

పాలే: హారి నియ్యల్లు బంగారంకానూ, నువ్వటోయ్ సూర్యనారాయణా. కూచో, కూచో, పోల్చుకోలేకపోయాను, నువ్వా నీ మప్లరూ, కోతిటోపీ.

సూర్య: మరే, చలి చంపేస్తోంది. ఇంత దిక్కుమాలిన చలిచేత. అలవాటైపోయిందిలే, ఇంకా? అది సరేగాని, ఎక్కణ్ణుంచి రావడం? సెలవు అప్పుడే అయిపోయిందా?

పాలే: హుఁ. (పెద్ద మూలుగు మూలిగి) ఇదిగో, ఓ సిగరెట్టు అందుకో. అగ్గిపెట్టె. క్రిస్మస్ సెలవులు? ఇంకా సెలవులలోనే వున్నా?

సూర్య: ఇన్నేళ్లొచ్చి మీరింకా ఇంకొందులోంచి బైటపడలేకపోతే, నన్ను దరికెక్కనిచ్చేదా తేవడు? చెప్పరేం, ముందు మీ సంగతి చెప్పండి. అప్పుడే సెలవు అయిపోయిందా?

పాలే: అహాఁ, ఎంతసేపు, కళ్లుమూసి తెరిచే అంతటిలో అయిపోతుంది. మాలతీపూర్ నించి వస్తున్నాను. నీసంగతి చెప్పవేం? ఎక్కణ్ణుంచి?

సూర్య: ఇక్కణ్ణించే.

పాలే: నాయనా, నీలాగ పైలాపచ్చీసు యీసున్నలో లేను. అర్ధరాత్రి వెళ్ళిపోయింది. ఏ స్టేషనో ఏమిటో చూశానా, అడిగానా?

సూర్య: ఊఁ, రాధామోహన్‌పూర్.

పాలే: సోవాగా?

సూర్య: కాదు, కూడు.

పాలే: ఎవరికి బదులు?

సూర్య: సోనాబాబుకి. అది సరేకాని, దేశం వెళ్ళారుకదా, ఏం తెచ్చారు?

పాలే: చూడూ, దేశం అంటే జ్ఞాపకం వచ్చిందీ, మీ యింట్లో వైకుంఠపాళీ ఉందా?

సూర్య: ఎందుకూ.

పాలే: పాపం, ఆపిల్ల అడిగింది. ఇమాటు తెచ్చిపెట్టమంది. ఆ అడివి స్టేషన్‌లో ఏం తోచడంలేదట.


సూర్య: ఏ పిల్ల?

పాలే: అదే, చిన్న మేష్టరుగారి అమ్మాయి. అమ్మాయేంలే, పురిటికొచ్చింది. తొలికానుపు... అదేమిటి అలా చూస్తావ్?

సూర్య: ఏంలేదు. వైకుంఠపాళీ అంటే..

పాలే: (ఆదుర్దాగా) అంటే?

సూర్య: ఏం లేదూ... ఏదో జ్ఞాపకం వచ్చి.



పాలే: ఏం జ్ఞాపకం వచ్చింది, చెప్పు చెప్పు, ఏదేనా ప్రేమకథా ఏం? అవంటే నాకు మహా చెడ్డయిష్టం. నేను—

సూర్య: మీ సున్నితమైన అభిరుచులు నాకు తెలియవ్ గనకనా?

పాలే: సరేలే... చెప్పవోయ్, నాదగ్గర దేనికి దాపరికం? కుర్రాడివి. అందులో ఒక డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నాం... చెప్తావా, పెద్దవాణ్ణి ఏదో విని సంతోషిస్తాను.

సూర్య: ఉద్ధరిస్తారు.

పాలే: చెప్పుదూ. ఊరించకా.

సూర్య: వైకుంఠపాళీ! ఎంత చిత్రమైన ఆట! ఒక్కసారే ఆడాను. వరసగా అయిదురోజులు. తరువాత మరి ఆడలేదు; ఇక జన్మలో ఆడతలుచుకోలేదు కూడా.

పాలే: ఏం?

సూర్య: చెప్తా వినండి. జీవితంలో ఇక మన కిచెప్పుకోవడాలే మిగిలాయి. అన్నీ పేకమేడలూ కూలిపోయి, చివరకి రోజులు రూళ్ళకర్రలా సాఫీగా గడచిపోతున్నాయి. అంచేత ఇహ చేసేదేముంది. గతం నెమరువేసుకోడం తప్ప?

పాలే: సరే, కవిత్వంలోకి దిగావు, అసలు సంగతి చెప్పు.

సూర్య: వినండి. ఆరేళ్ళ క్రితం ముచ్చట, కాలేజీలో చదువుకునేరోజులు. మీకు తెలుసుగా, చిన్నప్పటినుంచీ మా అక్కయ్యగారింట్లో పెరిగినానని. క్రిస్మస్ సెలవులకి ఓసారి వెళ్ళినప్పుడు, మీకు జ్ఞాపకం ఉందా — మనదేశం అంతటా పెద్ద తుపాను పట్టింది?

పాలే: అవునులే. పేపర్లలో చదివాను.

సూర్య: ఓహో, ఆ రోజుల్లో మీరు పేపరుకూడా చదివేవారన్నమాట. ఆఁ. అప్పుడే. మా అక్కయ్యగారింట్లో. మా అక్కయ్య, బావ, మా మేనకోడలు, మేనల్లుడు — అంతే. అయిదు రాత్రిళ్ళు, అయిదు పగళ్ళు, ఏక తుపాను — గాలీ వర్షం.

* * *

[పెనుగాలి వీచే చప్పుడు. తెరలు తెరలుగా, హోరుమని వర్షించడే ధ్వని.]

సూర్య: అక్కయ్యా.

నరసమ్మ: ఓయ్.

సూర్య: ఏం వాన, ఏం వాన. దీనితో అంతు అంటూ ఉండేదు కాబోలు. చేగోడీలున్నాయా, అయిపోయాయా, అక్కయ్యా.

నర: ఉన్నాయిరా, గూట్లో వెండి పళ్లెంలో ఉన్నాయి. తీసుకో. (కాస్త గట్టిగా) రా అమ్మా, కాంతం, రా. ఏం కాంతం, యిలా వర్షంలో కొట్టుకొచ్చావు. భోజనాలయాయా?

కాంతం: అయాయి పిన్నిగారూ, నా నాన్న, మావయ్య భోంచేశారు. ఇదిగో, మా రాలుగాయి ఇక్కడున్నాడేమో అని—

నర: సుబ్బయ్య: మరేం బెంగపెట్టుకోకు. వాడి కిక్కడ అన్నం పెట్టాను. నీ సంగతి చెప్పు, నువ్వు భోంచేశావా?

కాం: ఏం భోజనం పిన్నిగారూ. నన్ను తిండికూడా తిననిస్తాడా, మా నాన్న. (బాధపడుతూ) మా అమ్మే ఉంటేనా!

నర: అయ్యో, పిచ్చితల్లీ. పెద్దదాని

వవుతున్నావు, ఆమాత్రం ధైర్యం తెచ్చు కోవాలి, లే, నీకూ——

సూర్య : ఎవరూ, పెద్దదానివవటం ? ఓహో, కాంతం ! ఏం కాంతం ! కులా సాగా ఉన్నావా ?

కాం : ఓహోహో, సూర్యం, ఎప్పు డొచ్చావ్, సూర్యం ? తుపానులో కొట్టు కొచ్చావే.

సూర్య : అబ్బే, నేను మధ్యాహ్నం బండిలో వచ్చాను. సాయంత్రం మేఘాల మీద తుపానొచ్చింది.

కాం : (నవ్వుతూ) నువ్వే తుపాను లాంటివాడివు. నీకేం నాయనా, మహ రాజువు. అవును గాని, పిన్నిగారూ, మా బృహస్పతి ఏడీ? (గట్టిగా) ఒరేయ్; గాడిదా.

సుబ్బ : (దూరంనించి) ఓయ్. (దగ్గరగా వచ్చి) పిల్చేవా అక్కా ?

కాంతం : (కోపంగా) ఏం చేస్తున్నా విక్కడ?

సుబ్బ : నేనా? నేనే? మరీ, పిన్నిగారు అన్నం పెట్టేరూ, తినేశాను.

కాంతం : ఉద్ధరించావ్.

సుబ్బ : (ఏకు వు గొంతుకతో) ఏం చెయ్యను మరి. సాయంత్రంనించి నాన్నా, మామయ్యా పోట్లాడుకుచస్తూంటే. అక్కడ నాకు భయవేస్తోంది.

నర : ఊరుకో వె...ఏదో కుర్రకుంక. ఒరేయ్, సుబ్బయ్యా, పందిరిమంచం మీది కెళ్ళి పడుకో. అక్కడ రాముడూ, పాప ఉన్నారు. వాళ్ళని లేపకేం. రా, కాంతం, నీకూ సూర్యానికీ వడ్డిస్తా నూ. లేరా, సూర్యం.

కాంతం : బాబుగారో.

నర : బాబుగారు అప్పుడే భోజనానికి లేస్తారా, నీ పిచ్చిగాని. పదకొండూ కొడితేగాని, అరరాత్రి కిరాతులవేళ ఆయన భోజనం. (రయ్యిమని తెరల తెర లుగా తుపాను చప్పుడు.) అబ్బ, ఎన్నా ళ్లుంటుందో, యీ పాడుతుపాను. చీదరగా ఉంది. లెండి మరి. కాంతం! కంచాలు పెట్టు.

కాం : ఇదిగో.

[క్షణం విరామం.]

కాంతం : సూర్యం, వక్కపొడి వేసు కుంటావా?

సూర్యం : అలవాటు లేదు. అయినా తే, నీ చేత్తో యిస్తున్నప్పుడు ఎలా లేద నటం కాంతం?

కాం : ఊఁ.

సూర్యం : స్కూలుకి వెళుతున్నావా?

కాం : వెళ్లికేం. అదొక్కటేగా, కాస్త బతుకుమీద ఆశ కల్పిస్తూంది. లేకపోతే,

ఎన్నాళ్ళ నుంచో గారా బంగా పెంచుకున్న కోతిని తాను అమ్మివేయ దలచినట్టు ఒక దొరసాని పత్రికల్లో ప్రకటించింది. కానీ తన కత్యంత ప్రీతి పాత్రమైన ఆవానర శ్రేష్ఠాన్ని ఆమె అమ్మివేయ దలుస్తున్నందుకు చాలామంది ఆశ్చర్య పడి ఇందులో ఏదో కిటుకుంటుం దని దాన్ని కొనడానికి సాహ సించలేక పోయారు. అందు వల్ల ఆ దొరసాని పత్రికల్లో మళ్ళీ ఇలా ప్రకటించింది.

"నా కోతి ముసలిదై పోయిందని గానీ, లేక దాని కేదో ఆరితీరని రోగం దాపు రించిందని గానీ నేను దాన్ని అమ్మివేయడం లేదు. కొరిక సమయాల్లో దాని చేష్టలు చూస్తూ కాలం గడిపిదాన్ని నేను కానీ ఇక మీదట ఈకోతి అవసరం నాకుండదు. నేను త్వరలో పెండ్లి చేసుకో బోతున్నాను"

యం. ఆర్., చిత్తూరు.

ఇంకేం చూసుకుని, బతికటం.

నర : (లోపలినుంచి వస్తూ) చూసుకో వటం ఏమిటి?

కాం : పిన్నిగారూ, స్కూలుకి వెళుతు న్నావా అంటాడు సూర్యం.

నర: స్కూలేమిటిరా, పాపం! కాంతం నిజంగా వేలలో ఎంచదగిన పిల్లరా. ఎటు వంటి మొగుడొస్తాడో గాని, పాపం.

కాం : వచ్చారుగా, యమదూతలాగ.

సూర్యం : ఎవడువాడు, ఆ దుర్మార్గుడు, మరు్ఖి, దుందుభి ?

నర : ఆఁ, వాళ్ళ నాన్నకి అదో పిచ్చి. మేనమావకిచ్చి పెళ్ళిచేస్తానంటాడు. కాకి ముక్కుకి దొండపండు అన్నట్టు. వా డెవడో ఉత్తరాదిలో ఉన్నాట్ట. ఏదో పని. యీమధ్యనే పెళ్ళాం పోయిందట.

సుబ్బ : (గాభరాగా ప్రవేశిస్తూ) చంపే స్తున్నారు. చంపేస్తున్నారు. గది గోడల నిండా నెత్తురు.

నర : (ఆందోళనగా) ఎవర్నిరా ? ఎవర్రా ?

సుబ్బ : నల్లుల్ని—పిన్నిగారూ ! ఎన్ని నల్లులనుకున్నారూ ! బాబయ్యగారు ఒక్కొ క్కటే తీసి గోడకేసి రాసేస్తున్నారు.

కాం : (కోపంతో) హారి చవటా. చూడగా చూడగా నీకు పిచ్చెక్కుతూన్న ట్టుంది. ఇంత బుర్ర లేకపోతే ఎలాగరా ? ఇదొకటి పిన్నిగారూ, నాకు గుండెలో కుంపటి. ఎన్నిటికని చెప్పండి. అటువంటి నాన్న. ఇంట్లో ఉన్నామో ఊడేమో, తింటున్నామో, పస్తుంటున్నామో, అక్క

ర్లేదు. ఏమేనా అంటే - పెళ్లి చేసేస్తాను, ఒప్పుకో, అంటాడు.

సూర్యం : అంటాడంటాడు.

కాం : ఇటు వీడు చూస్తే, ఉత్త బృహ స్పతీ, బుద్ధావతారం. ఏం దారి చెప్పండి.

నర : ఏం పరవాలేదు, వెర్రితల్లీ, అన్ని టికీ భగవంతుడు ఉన్నాడు. మా యింట్లో ఉండిపోండి, సరా. నా పిల్లలతో పాటే మీరూనూ ?

కాం : ఏమిటో పిన్నిగారూ, చివరకి మీరే నాకు తల్లీ, తండ్రీ, అన్నీ.

సూర్యం : సరేగాని, వర్షం యింకా ఎక్కువవుతోంది. ఒరేయ్ సుబ్బయ్యా! నిద్రపోవేంరా ?

సుబ్బ : రావటంలేదు.

నర : యీరాత్రికి ఇంకేం వెళతావు కాంతం, ఇక్కడే పడుకో.

కాం : అప్పుడే నిద్రరావటంలేదు. కడు పులో బెంగగా ఉంది.

సూర్యం : మరేం భయంలేదు, నిద్ర రాకపోతే, లే, చదరంగం ఆడదాం.

కాం : చదరంగం ఒద్దుబాబూ, ఎవడి తరం యీరాత్రి, వైకుంఠపాళీ ఆడతాం అందరం కలిసి.

నర : నేను ఆడను. చూస్తాను కావలస్తే, లేదా, పుస్తకం చదువుకుంటాను.. మీ రిద్దరూ ఆడుకోండి.

కాం : అయితే ఒక్క ఆటఆడి చూసే ద్దాం. ఏం సూర్యం ?

సూర్యం : సరే.

[క్షణం విరామం.]

కాం : (పాడుకుంటూ వస్తూన్నట్టు.)

# ★ నిచ్చెనలు పాములు ★

పొడుస్తూ పొలుడు
పొన్న పువ్వూ చాయ
పొన్న పువ్వు మీద
బాగడపూ చాయ
శ్రీ సూర్యనారాయణా,
మేలుకో
హరిసూర్యనారాయణా.

నర: వాడప్పుడే లేస్తాడే వెర్రితల్లీ, నేనేం కోడినా, కాకినా, ఊ తెల్లారక ముందే లేవడానికి, అంటాడు.

కాం: (నవ్వుతుంది) కోడీ కాకీ కంటె కనికిష్టం, అవి సైతం తెల్లారేసరికి లేచి పోతాయి. (గట్టిగా) ఓ సూర్య భగవాన్లు గారూ.

సూర్యం: (లోపలినించివస్తూ) ఎవరూ? ఓహో కాంతమా?. అప్పుడే స్నానం, కాఫీ, అన్నీ అయిపోయినట్టున్నాయే?

నర: అప్పుడే ఏమిట్రా, నీ మొహం, ఏడుదాటి లేను.

కాం: (నవ్వుతుంది) వంటకూడా చేసేశాను పిన్నిగారూ, వాళ్లెప్పుడొస్తే

పగులగొట్టుచున్న తలనొప్పియా?



సారిడన్‌ను పుచ్చుకోండి

దీనిలో యాస్పిరిన్ గాని, మత్తు మందులుగాని లేవు-పుచ్చుకొన్న తరువాత విరుద్ధావరచే లక్షణములు కలుగవు. సారిడన్ నొప్పిని పోగొట్టును!

అప్పుడు వడ్డిస్తాను. ఇలాగే వేపుకు తింటాడు పిన్నిగారూ, నాన్న. వేళకి తిండికి రావడానికి కూడా ఆయనగారికి కష్టం. అందులో మావయ్య జతపడ్డాడా, ఊఁ ఏక పేకాట, పేకాటా, చుట్టలూ, ఇంకా ఏం తోచకపోతే సుబ్బయ్యకి వీపు మీదా, నాకు మాటలతో-టీ పెట్టి. వదువు కుండికి కూడా తోచదు.

సూ: సరేలే ఉండు. కాఫీతాగి వస్తాను. తుపానులో ఏం చదువుతావు, వైకుంఠపాళీ ఆడదాం.

కాం: (వెటకారంగా) మా చిట్టి నాయనే. వైకుంఠపాళీ అంటే నీకు అస హ్యమేమో.

సూ: లేదు. అభిప్రాయం మార్చు కున్నాను.

కాం: సరే.

[క్షణం విరామం]

కాం: (పాడుకుంటూ వస్తూన్నట్టు)

ఉదయిస్తూ బాలుడూ
ఊల్లిపువ్వూ చాయ
పుల్లిపువ్వూ మీద
ఉగ్రంపు పొడిచాయ,
శ్రీ సూర్యనారాయణా మేలుకో
హరి సూర్యనారాయణా.

ఏం వాన ఏం వాన! ఇవాళ మూడో రోజు కదూ సూర్యం. యీ తుపానూ? తగ్గుతుందా బాబూ, ఎప్పటికైనా?

సూర్య: తగ్గదు. నువ్విలా పాడినకొద్దీ తుపాను ఎక్కువౌతుంది.

సుబ్బ: సూర్యం బావోయ్.

సూర్యం: ఏమిరా బాబూ, ఏం?

సుబ్బ: రోడ్డు-చివర మూడు దిరిసెన చెట్లు పడిపోయాయి.

సూర్యం: నీకెలా తెలిసిందిరా యీ కబ పటి వార్త?

సుబ్బ: వేణు చెప్పాడు. వాడికి వెంక టేశ్వర్లు చెప్పాడు.

సూర్యం: వాడి కెవరు చెప్పారట?

సుబ్బ: ఎవరికి?

సూర్యం: వెంకటేశ్వర్లుకి.

సుబ్బ: ఏమో మరి. (అత్రుతగా) అడిగి రానా?

కాం: ఏడిశావ్. ఎవర్నీ అడగక్కర లేదు. కూర్చో. ఇంతోటి మహా వార్తను. అందులో ఆశ్చర్యం ఏముంది! ఇళ్లే పడిపో

తున్నాయి, మనుషులు చచ్చిపోతున్నారు. కానీ సూర్యం మరీ, ఎంతసేపు తాగుతావ్. ఆ కాఫీ. నేను పోతాను బాబూ అలా గయితే.

సూర్యం: ఉండుండు, అయిపోయింది. ఒరేయ్ సుబ్బిగా.

సుబ్బ: ఆఁ.

సూర్యం: మాడూ, నెమ్మదిగా వంటిం టోకి వెళ్లి అగ్గిపెట్టె తస్కరిస్తావ్?

సుబ్బ: అంటే?

కాం: (నవ్వుతుంది) బలే. వాడిదగ్గరా నీ పాండిత్యము. అగ్గిపెట్టెరా. పిన్నిగారు చూడకండా తీసుకురా. లే సూర్యం – పందెం నీది – వెయ్యి.

సూర్యం: ఇదిగో. (గవ్వల చప్పుడు) నాలుగూ. మళ్ళి, రెండూ. ఎక్కడుంది నాపావు?

కాం: ఇదిగో, యీ కుండేలు గదిలో ఉంది. (గబగబా) ఒకటి, రెండు, మూడు, నాలుగు, అయిదూ, ఆరూ, అమ్మయ్యో, యాగంలోకి వచ్చావు. నిచ్చెన, స్వర్గ లోకంలోకి తీసుకెళ్లింది నీ పావుని.

సూర్యం: బలే. యీ పటం కనిపెట్టిన వాడి కెవడికో ఆనాటివాళ్ళ మనస్సులుకూడా తెలుసల్లే ఉంది. సరే. నువ్వెయ్యి.

కాం: ఇదిగో...మూడూ. ఛీ ఎప్పుడూ మంచి పందెం పడదూ. నా పావు ఎక్క డుంది? చెట్లల్లో. అమ్మయ్యో, ఒకటి, రెండు, మూడు. దేవుడా మళ్ళీ పాము మింగేసింది. (సాగదీస్తూ) మళ్లీ మొట్టమొద టికి. సరేలే.

సూర్యం: ఏదీ, ఆపావు? దగ్గం ఏం రాసుందో చదువ్.

కాం: ఆఁ వాడి నెత్తి. ఏవో రాశాడు, నీలాంటి ఊసుపోనివాడు.

సూర్యం: చదువ్. మోహము! చూశావా మరి. అందులో పడితే ఏమవు తుంది మరి.

కాం: (పరాగంతో) సరేలే, ఆడుదూ.

సూర్యం: ఇదిగో. మూడూ. అమ్మయ్యో, హిడింబి గదిలో పడ్డాను.

కాం: పెరిపోతున్నావు గబగబా ముందుకి.

సూర్యం: పరవాలేదు కాంతం, ఎక్క డికీ పోతాను. నువ్వొచ్చిందాకా ఆగు తాను.

కాం: ఏమో, నన్ని పాములు ప్రాణం తీసేస్తున్నాయి.

(నరసమ్మగారి గొంతుక)

నర: ఏఁడ్రా. మీ ఆట బంగారం గానూ, వినుకలేద్రా. మూడు రోజుల నుండి ఏళటాకీని ఆడుతున్నారు.

కాం: ఏం చెయ్యం పిన్నిగారూ, యీ

తుపాను చూడండి. చీదరెత్తించేస్తోంది. ఉడకేసి వాళ్ళకింత పడెయ్యడం తప్పితే కొంపలో ఉండ బుద్ధివెయ్యను.

నర : నే ఒద్దొన్నా నే వెర్రితల్లీ. నేనూ ఆడుదును. తీరిక లేదు. మీకు యీ వైకుంఠపాళీ పిచ్చి, రాముడుకీ పాపకీ కారమ్సు పిచ్చి, ఆఫీసులో ఆయనకి పజిల్సు పిచ్చి. అందరం యీ తుపానులో చిక్కడిపోయాం.

కాం : మరే పిన్నిగారూ, తుపాను. (గాలీ, వర్షం చప్పుడు).

[క్షణం విరామం ]

కాం : (పాడుతుంది)

జామెక్కి బాలుడూ
జాజిపువ్వా చాయ
జాజిపువ్వా మీద
సంపెంగ పూచాయ
శ్రీ సూర్యనారాయణా,
వేలుకో
హరి సూర్యనారాయణా.

నర: (చలితో వణికిపోతున్నట్టు) హుఁ, హుఁ హుఁ... కాంతం, మీకు చలివేయడం లేదర్రా, ఒరేయ్ సూర్యం, కాస్త ఆ పందిమంచం దగ్గిర కిటికీ వేసెయ్, పిల్లలకి జల్లుకొడుతుంది.

కాం : లేదు పిన్నిగారూ. అప్పుడే యివాళ నాలుగోరోజు. రేపటికైనా తగ్గుతుందో లేదో, యీ వాయవ్యారి తుపాను.

నర : సుబ్బయ్యేడీ ?

సూర్యం : (నవ్వుతూ) సుబ్బిగాడా, వాడు వాళ్ళనాన్నలాగే జీనియస్ అనుకో. అడివిగాడిదకి కొమ్ములెన్నిరా అన్నాను. కనుక్కొస్తానని రాముడు దగ్గిరికి పరిగెత్తాడు. (గట్టిగా) సుబ్బయ్యాఠి, ఒరే సుబ్బయ్యా.

సుబ్బ : (లోపలనుంచి) ఓయ్. (దగ్గిరగా) పిలిచావా?

సూర్యం : కనుక్కున్నావురా?

సుబ్బ : ఆఁ! రెండుటా.

[అంతా గొల్లుమని నవ్వుతారు.]

నర : ఊరుకోరా సూర్యం. నువ్వు మరీనీ.

కాం : చూడండి పిన్నిగారూ, వాణ్ణి వెర్రివాణ్ణి చేసి ఎలా ఆడించేస్తున్నాడో.

నర : ఫరవాలేదే. ఏదో కాస్తనవ్విస్తూ, ఆడిస్తూ, వాడికి కాస్త ఉషారివ్వనీ. మరీ పాపం, ఆ నాన్న వాడి సంగతే పట్టించుకోడు:

కాం : ఏదీ సూర్యం. పందెం ఎవరిది. నీదేనా? వెయ్యి. (జాలిగా) ఆ సైసా ముచ్చటకి గెలవలేదు. ఒక్కసైనా గెలిచి మానేద్దామనీ.

నర : తుపాను తగ్గితే కాని గెలవలేవే తల్లీ.

సూర్యం : అవును. ఒకటీ, రెండూ సారూప్యంలోంచి తిరుగుడుపువ్వుగడిలోకి వచ్చాను. (గవ్వల చప్పుడు — తుపాను హోరు. [క్షణం విరామం.)]


కడుపులోని అస్వస్థతతో మీ నిత్య ఆనందమును చెడగొట్టుకొనవద్దు!



అజీర్ణము, గుండెమంట. లేక పైత్యమువల్ల బాధపడుతుంటే, తళతళ మెరయుచు పొంగు ఈనోస్ ఫ్రూట్ సాల్ట్ ఒక గ్లాసు మీరు పుచ్చుకోండి. దానికిగల అమ్ల వ్యతిరేక గుణము కడుపులోని "భారపు అనుభవమును" త్వరగా తగ్గించి మీరు ఉత్సాహంగా, సంతోషంగా ఉండుటలో సహకరించును. ఈనోస్ కాలేయమును మందముగా ఉండకుండునట్లుచేసి మీ మలాశయమును క్రమ స్థితిలో నుంచును. ఈనోస్ సేవించి జీవిత ఆనందమును అనుభవించుడు.

ఈనోస్
'ఫ్రూట్ సాల్ట్'

మిమ్ములను ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉంచును

తాజా గుణము చిరకాలముండుటకుగాను సీసాలలో అమ్మబడును.

"ఈనో" మరియు "ఫ్రూట్ సాల్ట్" అను మాటలు రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కులు




ENO. 8163

# ★ నిచ్చెనలు—పాములు ★

కాంతం : (పాడుతుంది)

మధ్యాహ్న బాలుడూ
మల్లెపువ్వూ ఛాయ
మల్లెపువ్వుమీద
మంకెన్న పొడిఛాయ
శ్రీసూర్యనారాయణా,
మేలుకో,
హరిసూర్యనారాయణా.

సూర్యం : (నవ్వుతూ) నువ్వింత లాలించి పిలిచినా, ఆ సూర్యనారాయణ ఉదయించడు. నువ్వేం కుంతీదేవివా?

కాం : ఆఁ, ఉదయించక ఊరెట్టుకుంటాడా ఏం? ఇవాళకి అయిదో రోజు. సోమవారంనాడు వెలిగించిన దీపాలు. మంగళ, బుధ, లక్ష్మి, ఇవాళ శుక్రవారం.

సూర్య : ఇవాళ కొత్త తెరిపి ఇచ్చింది మరి. సాయంత్రం సూర్యదర్శనం అవొచ్చు (హఠాత్తుగా) అదేమిట్రా, సుబ్బయ్యా, ఏడుస్తున్నావేం?

సుబ్బ : (ఏడుస్తూ) నాన్న కొట్టాడు.

కాం : (విసుక్కుంటూ) కొట్టకేం చేస్తాడు మరి. అంతేగా ప్రయోజకత్వం, ఏడవకు, వేణు దగ్గిరికి వెళ్ళి ఆడుకో...

సూ : అదేమిటి కాంతం. ఏదీ, ఇలా చూడు, తలెత్తు, ఛా, ఎందుకూ కళ్ళమ్మట నీళ్ళు. ఛా, తప్పు, ధైర్యం తెచ్చుకోవాలి. ఇంతమాత్రానికే బెంబేలు పడిపోతే ఎలాగ?

కాం : (ప్రయత్నంమీద దుఃఖం ఆపుకుంటూ) - ఏమిటో సూర్యం. నాకంతా అగమ్యంగా ఉంది. పుట్టిన దగ్గరనించి ఒక్కలా నడుస్తోంది జీవితం. నా సంగతి సరే, వాణ్ణి చూడు, తల్లిలేని పిల్లడు, వట్టి అమాయకుడు. బుద్ధావతారం. వాడి సంగతి ఏంగాను. నా సంగతి ఏంగాను?

సూ : ఏం భయంలేదు కాంతం. జీవితమే అంత. యీ ఆటలాగే, అన్నీ పాములూ నిచ్చెనలూ, పైకెక్కుతుంటాము, కిందకి దిగుతూంటాము. అందరం అంతే.

కాం : నీకేం సూర్యం, ఆడదాని హృదయం నీకేం తెలుస్తుంది. ఆడదాని బాధ నీకేం తెలుస్తుంది.

సూ : కాంతం, నువ్వు అలా అంటే నేనింకేం చెప్పను? నీకేం కావాలి? నేనున్నన్నాళ్ళు నీకేమీ భయం లేదనుకో. నిన్ను సుఖపెట్టడం తప్ప, ఇంకో ఆలోచనే నాకు లేదు. అంతా నీలో ఉంది.

కాం : ఏమిటో సూర్యం. ఏమీ ఎరగని దాన్ని. అమ్మే ఉంటే నా అనిపిస్తుంది. నాన్న సంగతి నీకు తెలుసుగదా. ఇక నాకు మిగిలిందల్లా పిన్నిగారూ, ఆ మిషనరీ దొరసానీ. దొరసాని మట్టుకు ఏం చేస్తుంది, స్కూల్లో జీతం లేకుండా చదువుకోనిస్తుంది.

సూ : దిగులు పడకు కాంతం. ఇంకొక్క రెండేళ్లు కళ్లు మూసుకో. తరవాత నేనే చదివిస్తాను నిన్ను.

కాం : అంటావు. అంతే. నీ చదువయిపోయాక నువ్వూ అందరిలాగే ఓ యిల్లాల్ని కట్టుకుని, ఏ ఉద్యోగానికో ఎగిరిపోతావు. అప్పుడు నేను జ్ఞాపకం ఉంటానా నీకు?

సూ : అదంతా నీదయ. నువ్వే నన్ను మరిచిపోతే?

కాం : అక్కడే పొరపడుతున్నావు సూర్యం. ఆడది అంత త్వరగా, అంత సులభంగా మరిచిపోలేదు; మీలాగ, ఏనాటికయినా నేను నీకు బోధపడతానా సూర్యం.

సూర్యం : నీకోసం ఎంతకాలమైనా ఆగుతాను కాంతం, నువ్వు నాకోసం ఆగు.

(నరసమ్మగారి గొంతుక.)

నర : కాంతం, ఎందుకే సుబ్బయ్య ఏడుస్తున్నాడూ? ఏమైనా అన్నావా ఏమిటి?

కాం : అయ్యొయ్యో, రాత. నేను వాణ్ణేమంటాను పిన్నిగారూ. మరేమీ, నాన్న కొట్టాడు.

నర : వాడి చేతులు పడిపోనూ, కుర్రాణ్ణెందుకే అలా కొట్టుకుంటాడూ?

సూర్యం : నే నూరుకోబెడతానుండు. (గట్టిగా) సుబ్బయ్యా.

సుబ్బ : (దూరంనించి) ఓయ్. (దగ్గరగా) ఎందుకూ?

సూర్యం : ఏడుస్తున్నావురా?

సుబ్బ : ఆఁ.

సూర్యం : ఎందుకూ?

సుబ్బ : ఏమిటో మరీ. అప్పుడప్పుడు ఏడవ బుద్ధివేస్తుంది. నాన్న కొడతాడు. అక్కయ్య తిడుతుంది. బళ్లో మేష్టరూ కొడతాడు. ఏడుస్తాను మరి.

సూర్య : ఏడిశావ్. అలా ఏడవకూడదు ఆడదానిలాగ చూడూ, సుబ్బయ్యా, పొడుపుకథలు అడుగుతాను, జవాబు సరిగ్గా చెపితే, నీకు మంచి ప్రెజెంట్.

సుబ్బ : అడుగు మరి.

సూర్య : చిట్టినాయన. అన్నింటికీ సిద్ధమే. ఇది చెప్పు చూదాం. కళ్ళు రెండే కాని కాళ్లు మాత్రం రెండు. ఉన్న నోరు ఒకటైనా, వాగుడు మాత్రం పదినోళ్ళది. ఏమిటది?

సుబ్బ : ఏమిటది? మళ్ళీ అనుగా?

సూర్య : నీ మొహం. జాగ్రత్తగా విను. కట్టింది గాలిమేడ. గోడలుమాత్రం ఇసికా, సున్నం, కదల్లేదుగాని పరిగెత్తాలని ఆశ. ఏమిటది?

సుబ్బ : ఏమో బాబూ, మొదట చెప్పిందే ఇది.

సూ : అప్రన్నా. ఆఖరుదాన్ని, సరిగ్గా విను. కళ్ళున్నాయిగాని, దృష్టి లేదు. నోరుందిగాని వాయిలేదు. మాట ఉంది గాని మంతిలేదు. పగలు.

కాం : ఛా, ఏమిటదీ, వెర్రివాగుడు. నువ్వు చెప్పూ, సమాధానం చూదాం.

సూ : (నవ్వుతాడు) నాకుమట్టుకు ఏం తెలుసు?

కాం : అమాయికులతో చెలగాటం ఆడకు సూర్యం. ఎంత బాధగా ఉంటుంది.

సూర్యం : వాడా అమాయకుడు. ఏమిరా సుబ్బయ్యా, నువ్వు అమాయకుడివా?

సుబ్బ : ఏమో మరి. అంతా అంటున్నారు.

సూర్యం : పెద్దయాక నువ్వు ఏం పని చేస్తావురా?

సుబ్బ : ఉదాలి బంట్రోతు. బిళ్ల రోజూ ధగధగా మెరిసేటట్టు తోముతాను.

కాం : ఓరి నీ మొహం యీడ్వా, ఆశేం కోతికలురా.

సూర్యం : మీ తమ్ముడు మరేం అనుకున్నావ్. బృహస్పతి.

* * *

[క్షణం విరామం. రైలు బాయు వేగంతో పరిగెడుతున్న చప్పుడు ]

సూర్యం : వినావా, పాలేశ్వరుడు


## రత్నపురుషవేష్టం

సువర్ణము, రత్నాదియములు కలిపి తయారుచేయబడినది. శుక్లనష్టము, గుండెదడ, నరముల బలహీనము అతిమూత్రము మొ॥ మేహ వ్యాధులను హరించును. బలమును, కాంతిని, ధాతుపుష్టిని, యిచ్చును. అనేక యోగ్యతా పత్రాలు కలవు. డబ్బా రు. 3-12-0 వి. పి. రు. 1-0-0.

ఇండియన్ మెడిసన్ హౌస్,
లక్ష్మీటాకీసు రోడ్డు - విజయవాడ-2.

గారూ, అదీ జరిగింది. ఏదీ, ఆ సిగరెట్టు పెట్టె ఇలా అందుకోండి.

పాలే: ఇంద ఎన్నాళ్ళయింది, ఇది జరిగి?

సూర్యం: చెప్పాను కదుటండి. తుపానొచ్చిన సంవత్సరమనీ. అయిదేళ్ళవదూ దగ్గర దగ్గరా.

పాలే: 'అవదు మరీ. అవుతుంది..... అమ్మాయి పూర్తి పేరు ఏమిటన్నావూ?

సూర్యం: లక్ష్మీకాంతం.

పాలే: వాళ్లనాన్న పేరు?

సూర్య: పురుషోత్తం. మీకేమైనా తెలుసా ఏమిటి?

పాలే: అబ్బే, ఊరికే అడిగాను. తరవాత ఏం జరిగింది? ఆ అమ్మాయిని ఎప్పుడైనా చూశావా?

సూర్య: లేదండీ. ఆతరవాత మా వాళ్లకి ఆ ఊరునుండి బదిలీ అయిపోయింది. నేను కాలేజీలో ఉన్నప్పుడు కాంతం రెండు మూడు ఉత్తరాలు రాసింది. జవాబు ఏం రాయడానికీ తోచలేదు. సంజెలు మ్లుల్లు మనేని. వేళ్ళు వణికేవి. రెండు మూడు సార్లు రాసి చింపివేశాను కూడా. అటు తరవాత ఏముంది. మామూలు కథే. ఉద్యోగం కోసం నేను యిలా దేశదేశాలు తిరగడం, మా మేనమామ కూతుర్ని పెళ్ళాడడం, ఇవన్నీ జరిగాయి. సరే, మా ఆవిడ మీకు తెలుసుగా.

పాలే: తెలియకేం. మరి కాంతంకోసం వెతకా లనిపించలేదూ? నువ్వు పెళ్ళాడి నప్పుడు నువ్వు చేసిన పని మంచిదే ననిపించిందా?

సూ: ఏమిటో. తరవాత క్రమంగా నిరాశ ఎక్కువైపోయింది. జరిగిందేదో జరగనివ్వడమేగాని, స్వంతంగా ఆలోచించే శక్తిపోయింది. గాలి ఎటువేస్తే అటే. అదిగాక, ఆ తుపానులో ఏమిటో ఉందండీ, పాలేశ్వరుడుగారూ, నక్క చెప్పినట్లు, అంతగాలివాన నే నెప్పుడూ చూడలేదు. ఆ అయిదురోజులూ మహా వింతగా ప్రవర్తించాం, అంతా ఏదో భయం. ఏదో బెంగ. అప్పట్లో నాకనిపించేదీ, "ఏదో రెండుమూడు జన్మల అనుభవాలు కలిసిపోయాయి"ని. అప్పుడు కాంతం ఎలా కనిపించేదో తెలుసా? ఏదో జన్మజన్మాలనుంచీ వాతో కలిసి బతుకుతున్న మనిషిలాగ, నాకోసమే అసలు యీ భూమ్మీద పుట్టినట్టు అనిపించేది. కాంతం ఏమాట మాటాడినా అది ఇదివర కెక్కడో విన్నట్టూ, అప్పాళ్ళో కాక, యిదివర కెక్కడో, ఎప్పుడో కాంతాన్ని చూసినట్టూ, అనిపించేది. ఉండుండి భయంవేసేది. తుపాను అనుకుంటాను.

పాలే: అవును. ప్రకృతి చెలరేగితే మనం ఏమాత్రం! గడ్డిపోచల్లా కొట్టుకుపోతాం. అయితే మీ బావగారి పేరు ఏమిటన్నావ్?

సూ: శివానందంగారు, మీకు తెలుసా ఏమిటి?

పాలే: అబ్బే. ఊరికే అడిగాను.

సూ: ఏమిటో పోనిస్తురూ, పోని. అయితే ఎప్పుడొచ్చేనన్నారూ, సెలవు నుంచీ.

పాలే: మూడు రోజుల యింది. ఆఫీసులో అడుగు పెట్టగానే రిలీవింగు పంపివేశారు.

సూ: మీకేమండీ, సీనియర్ పక్షులూ, కష్టం ఏమాత్రం?

పాలే: అబ్బే, ఇంక ఆ వ్యాపకం పెట్టుకోదలుచుకోలేదు.

సూ: అహా, అపర ధర్మరాజులు. పది హేనురోజులైంది, నేను లైనుమీదికి వెళ్లి. ఫుడ్డీ, తర్కారీ!! అన్నం లేదు.

పాలే: కష్టం ఏమాత్రం?

సూ: ఆఁ, ఏకో, టీ, సిగరెట్లూ కలిసొచ్చాయి. అంతే, ఓహో, ఒచ్చేశామండోయ్. జంక్షన్ వొచ్చేశాము. టైమెంతో. పదకొండుం బావు. రైట్ టైమ్. డ్రైవరు ఉద్దండుడులా ఉన్నాడు. అమ్మయ్యా, కొంపచేరుకొనే సరికి అర్ధ రాత్రి అవుతుంది.

**[రైలు ఆగినచప్పుడు, పట్టాలు తొలగించుకుని, టకటకమని కీచుమని స్టేషనులో ఆగే ధ్వని, కోలాహలం. జనసమ్మర్దం.]**

సూ: రెండి పాలేశ్వరుడుగారూ, బిచాణా సర్దండి. కబుర్లు చెప్పుకుంటూ కమ్ముకొమ్మంచి నడిచిపోదాం.

పాలే: నువ్వు ముందువెళ్లు నాయనా. నాకు కొంచెం పనుంది. చిన్న మేష్టరుతో కొంచెం మాటాడి, తరువాత ఒస్తాను.

సూ: అచ్ఛా. అయితే నేను నడుస్తాను మరి, పొద్దున్నే మా ఇంటికి కాఫీకి రండి.

పాలే: మంచిది నాయనా, బతికి సుఖపడు. ఆగకు, ముందు నడువ్. తరవాత కలుసుకుందాం.

సూ: వెళ్లి రానా?

పా: సరే.

* * *

**[క్షణం విరామం.**

**తలుపుకొట్టిన చప్పుడు.]**

సూ: జానకీ...జానకీ...జానకీ...
(తలుపు కొట్టిన చప్పుడు.)

జానకి: (లోపలనుండి) - వస్తున్నా—
(గడియ తీసిన చప్పుడు).

సూ: హమ్మయ్య యీ లైను డ్యూటీ కాదుగాని, ప్రాణంపోతోంది జానకీ.

జా: భోంచేశారా? రెండి. అంతా సిద్ధంగా ఉంది.

సూ: ఎలా తెలుసు నీకు? ఇలా అర్ధ రాత్రి దిగబడతానని.

జా: బాగుంది సరసం. కంట్రోల్ ఫోన్లో చెప్పారుగా.

సూ: ఎవరు చెప్పారు?

జా: కోనయ్య. సాయంత్రం పనిగట్టు కొచ్చి చెప్పాడు.

సూ: సరసం ఆడి ఉంటాడు.

జా: ఏడిసినట్టే ఉంది. ఎవరితో?

సూ: ఏమో, నీకే తెలియాలి.

జా: చెప్పుదురూ, ఎందుకొచ్చిన గోల, నాకు నిద్దరొస్తోంది బాబూ.

సూ: ఏమిటి చెప్పడం?

జా: భోజనం జేస్తారా?

సూ: చెయ్యను.

జా: రక్షించారు. అయితే పడుకోండి హాయిగా. తెల్లారేక మాటాడుకుందాం.

సూ: ఏమిటి సంగతులు? మీ నాన్న దగ్గరనుండి ఏమైనా ఉత్తరాలొచ్చాయా?

జాన: లేదు. అన్నట్టు చూశారా? ఎంత చిత్రంగా ఉందో; విన్నారా, మీరీ సగంతి?

సూ: ఏ సంగతి?

జా: మన పొరుగాయన పాలేశ్వరుడు గారు. రెణ్ణెల్లు సెలవుపెట్టి దేశంవెళ్ళి ఏం చేశాడో తెలుసా?

సూ: ఇద్దరు కలిసే ప్రయాణం చేశాం ఇందాక. ఏం చేశాడేమిటి? కొంపతీసి పెళ్ళిచేసుకోలేదు కద.

జాన: సరిగ్గా అదే చేశాడు. వయస్సు మళ్ళాక బుద్ధి పెడతలలో పడుతుంది కాబోలు. కాలనీ అంతా ఒకటే యిది.

(53 వ పేజీ చూడండి)




**How To Speak & Write Correctly**

ఇంగ్లీషులో వ్రాయబడినది

228 పేజీలు!

వెల రు. 2/-

పోస్టేజి అ. 10/-

**A. S. Money & Co., (A.P)**

14, Sambier Street, Madras 1.

# ★ నిచ్చెనలు—పాములు ★

(11-వ పేజీ తరువాయి)

సూ: వేళాకోళమా, నిజమా? సరిగ్గా చెప్పు, పెళ్ళే!

జాన: అహాఁ, సాక్షాత్తూ! వేళాకోళం అంటారేమిటి, నాకేం కర్మ, మీతో వేళాకోళం ఆడేదాకా?

సూ: మరెవరితో ఆడతావు?

జా: చాల్లెండి. సరసం. కాని పాపం, నాకా అమ్మాయిని చూస్తే జాలేస్తుందండీ. అమ్మాయేమిటి లెండి, ఒక చెంప నెరిసింది. అయినా అన్యాయవండీ. ఇన్నాళ్ళూ ఉండి యిప్పుడు పుట్టిందేవిటి చెప్మా ఈ నకీబుద్ధి! ఎంత చక్కగా—ఉందనుకున్నారమ్మాయి! పాపం! కుందనం బొమ్మనుకోండి. మొగిలిపొత్తురంగు.

సూ: కూడా తీసుకొచ్చేశాడా ఏవిటి?

జా: మరేవిటి లేకపోతే. మూడు రోజులు అయింది. కలుపుగోలు మనిషి. అప్పుడే మేం యిద్దరం ఫ్రెండ్స్ అయిపోయాం. స్కూల్ ఫైనల్ చదివిందట మళ్ళీ. చెల్లీ అంటూ ఇవాళల్లా ఇక్కడే ఉంది. మన పెళ్ళి ఫొటో చూసి ఎంతో ముచ్చట పడింది.

సూ: చూశావా! పాలేశ్వరుడూ ఎంతలోతైన మనిషో. ఇలాంటవాళ్ళే తడిగుడ్డలతో గొంతుకలు కోస్తారు. ప్రయాణం చేస్తున్నంతసేపూ మరేవో సంగతులు మాట్లాడాడు కాని, పెళ్ళిఊసే ఎత్తాడు కాదు. అందుకే అంటారు, లోకంలో ఎంతలేసి వాళ్ళూ ఉన్నారని.

జా: ఇంకోటికూడా ఉందిలెండి మరి. ఏ మొహం పెట్టుకు చెపుతాడు తగుదునమ్మా అని. మొహంలో పెళ్ళికొడుకు కళ ఏమైనా వుంటేనా!

సూ: ఉండాలి. పెళ్ళికొడుకే మరీ. కాడూ. ఇదేమిటి, యీ టేబిలంతా ఇలా చిందరవందర చేశావు? యీ గవ్వలూ, పావులూ ఏమిటి చెప్పు!

జాన: మీరు మరీనండీ, కాస్సేపైతే, నేనూ యీ యింట్లో చెత్తే అంటారు. మధ్యాహ్నం తోచక ఆవిడా, నేనూ వైకుంఠపాళీ ఆడుకున్నాం. వైకుంఠపాళీ అంటే ఆవిడ చెవికోసుకుంటుంది. విసుగు లేకుండా ఆడగలదు ఇల్లాలు.

(బయటనుండి 'బాబూ, బాబూ,' అని కేక.)

సూ: ఎవరది? వస్తున్నా. (తలుపు తీసిన తప్పుడు) ఓహో వెంకటస్వామా? ఏం వెంకటస్వామీ? ఇంత రాత్రివేళ వచ్చావేం?

వెంక: ఏం చెప్పను బాబూ, మాయదారి రాత్రి. ఎంత గోరం బాబూ.

సూ: (కంగారుగా) ఏం జరిగింది?

వెంక: మన పాలేశ్వరుడుబాబు లేడూ. రైలుకింద పడిపోయారు. రెండు కాళ్ళూ తెగిపోయాయి.

సూ: శివ శివా! ఎంత ఘోరం! ఇప్పుడు ఇప్పుడు, అంతా అరగంట అవలేదోయి, ఆయన్ని నేను స్టేషన్లో ఒదలిపెట్టి. ఇద్దరం నైన్‌డౌన్‌లో కలిసి ఒచ్చాం, ట్రైన్‌మీంచి.

వెంక: మరే బాబయ్యా. అంతా కళ్ళు మూసి తెరిచేంతలో అయిపోయింది. కమ్ములకి అడ్డపడి వచ్చేస్తూంటే త్రీసిక్స్టీటూ మన్ను లేదూ, అరో ట్రైనెంబడి బండి వస్తూంది. చూసుకోలేదు. గభాల్న దానికింద పడిపోయారు.

జా: ఎంత దారుణం. ఏం దారి బాబూ యిప్పుడూ. చ్‌చ్‌చ్‌చ్.

వెంక: తమర్ని పెద్ద మేష్టరుగారు ఎంటనే రమ్మన్నారు బాబయ్యా.

సూ: పద వెళదాం. ఉండుండు. నన్నెందుకు రమ్మన్నారూ?

వెంక: తెలీదు బాబూ.

జా: వెళ్లండి పాపం. కాంతానికి చెప్పొద్దూ.

సూ: (దెబ్బ తిన్నట్టు) కాంతమా, ఏ కాంతం.

జా: అరే, ఏ కాంతమో తెలీదు? ఆయన భార్యండీ.

సూ: కాంతమా. కాంతం.

* * *

కాంతం: సూర్యం, కాళ్లు ఒణుకుతున్నాయి. దారి తెలీదు. నువ్వు గబగబా ముందుకి వెళుతున్నావ్.

సూర్యం: ఫరవాలేదు. ధైర్యం తెచ్చుకో కాంతం. నెమ్మదిగా నా వెనక రా. పద నీతోపాటే నడుస్తాను.

కాం: (నిస్పృహతో) ధైర్యం! ధైర్యం కాక ఇంకేముంది సూర్యం. ధైర్యం! ఇదివరకెక్కడో విన్నాను సూర్యం, యీ మాటలు. అవును. కాని ఏం లాభం. అంతా మించిపోయింది. నువ్విప్పుడు నా కోసం ఆగనూలేవు. నాకు ధైర్యం అవసరమూ లేదు.

సూ: ఇదిగో, మీ యింటికి వచ్చేశాం. కాంతం, యిప్పుడేమనీ లాభంలేదు. నిన్ను ఓదార్చడం నా ఉద్దేశం కాదు. ఎవఁని ఓదార్చను? కాని కాంతం, పాలేశ్వరుడు మీ మేనమామని నాకు యీ క్షణంవరకూ తెలీదు.

కాంతం: ఏవిఁటో కొందరి జీవితాల్లో అన్నీ నిచ్చెనలే. నాకుమాత్రం అడుగడుగునా పాములు.

సూ: కాంతం! పెళ్ళి యిన్నాళ్లెందుకు ఆలస్యం అయింది?

కాం: నాన్న పోయాక సుబ్బయ్య మరీ ఠెంఠేలుపడిపోయాడు. వాణ్ణి చూసుకుంటూ వచ్చాను. పాపం, వాడూ ప్రయత్నించాడు. కాని చదువు అబ్బలేదు. నేను ఎలిమెంటరీ స్కూలులో టీచరుగా చేరాను. వాణ్ణి ఓతోవలో పెడదామని ఎంతప్రయత్నించినా లాభంలేక పోయింది. చివరకి.

సూ: చివరకి?

కాం: తాలూకాఫీసులో దఫేదారుగా వేయించాను. (సన్నంగా ఏడుస్తుంది.)

సూ: నేను చెయ్యగలిగింది ఏమైఁనా ఉందా కాంతం?

కాం: ఏవుంది? దయుంచు సూర్యం అంతేచాలు. అనుకుంటారుగాని, మనం ఒకరికొకరం ఏం చెయ్యగలం.

సూ: ముందుసంగతి ఏమిటి?

కాం: ఇవాళ్లూ ఏమైంది! ముందూ అంతే. దేశంపోతాను. మళ్లీ ఒళ్లో టీచరుగా చేరతాను. సుబ్బయ్యని కనిపెట్టుకు ఉండడం తప్ప యింకేం ఉంది నాకు జీవితంలో ...వెర్రివాడు సుబ్బయ్య.

(పక్కింటి నుంచి సన్నగా పాటవినబడుతుంది.)

మేలుకో శ్రీ సూర్యనారాయణా.

**మేలుకో హరి సూర్యనారాయణా.**

కాం: ఎవరు సూర్యం, ఆపాట.

సూ: (బాధపడుతూ) జానకి.

కాం: మంచిది సూర్యం. జానకి చాలా మంచిపిల్ల. వేలలో ఎన్నదగినది. జాగ్రత్తగా కాపాడుకో. ఆవిణ్ణి సుఖపెట్టి నువ్వు సుఖపడు. వెళ్లిరా సూర్యం.

★

అవసరములో వున్నవారికి వరప్రసాదము.

సంతకం మీద రు 1,000/- ల వరకు బుణములు ఇవ్వబడును. వివరములకు:

ASIAN TRADING CORPORATION,
Behramji Mansion, Sir P. M. Road
P. O. Box No. 1759, BOMBAY-1.